## లక్ష్మీదేవిపల్లి ఎంపిపిపై

# విశ్వాసం లేదు..

- పార్టీలకు అతీతంగా ఎంపీటీసీల తిరుగుబాటు..
- గ్రామాలకు అభివృద్ధి చేస్తారనుకుంటే.. నిండా నిర్లక్ష్యం
- ప్రశ్నించిన ఎంపీటీసీలను బెదిరిస్తూ, అసభ్య పదజాలంతో నిందిస్తోంది
- కాంట్రాక్టర్లతో కమీషన్ల కోసం బేరసారాలు చేస్తోందని అభియోగం..
- ప్రభుత్వ పథకాల అమలులో పెత్తనం చేస్తూ.. అధికారులపై ఒత్తిడి
- పలుమార్లు వినతి చేసినప్పటికి మమ్మల్ని అపహాస్యం చేస్తున్నారని ఆవేదన
- కలెక్టర్‌తో పాటు జెడ్పీ సీఈవో, ఆర్డీవో, ఎంపీడీవోలకు వినతి

### అవిశ్వాస తీర్మానానికి 9 మంది ఎంపీటీసీలు వినతి



**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

తమను ఇబ్బందులకు గురిచేస్తోందని.. నిధులు రాకుండా అడ్డుకుంటూ.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని.. కాంట్రాక్టర్లతో కమీషన్ల కోసం బేరసారాలు చేస్తోందని.. ప్రభుత్వ పథకాల అమలులో పెత్తనం చేస్తూ.. అధికారులపై ఒత్తిడి తెస్తూ వారి పనులు చేయకుండా అడ్డుకుంటోందని.. ఓ మహిళా ఎంపీపీపై అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారితో పాటుగా ఇతర పార్టీలకు చెందిన 9 మంది ఎంపీటీసీలు తిరుగుబాటుకు దిగారు. సదరు ఎంపీపీపై అవిశ్వాస తీర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్‌కు, పలువురి జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఇందుకు సంబంధించి వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు వివిధ పార్టీల నుండి గెలిచిన ఎంపీటీసీలు కలిసి బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన భూక్య సోనాను మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ఎంపీటీసీ పరిధిలో వున్న గ్రామాలకు అభివృద్ధి చేస్తానని, అన్ని అభివృద్ధికి చెందిన పనుల గురించి అందరు ఎంపీటీసీల సమక్షంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటానని, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని వాగ్దానం చేయడంతో ఆమెను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కానీ అందుకు భిన్నంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ మిగతా ఎంపీటీసీల గ్రామాల అభివృద్ధిని కనీసం పట్టించుకోకుండా వ్యవహరిస్తూ ప్రశ్నించిన సభ్యులను బెదిరిస్తూ, అసభ్య పదజాలంతో నిందిస్తోందని పేర్కొన్నారు. మండల సభ్యులకు వచ్చిన ఎంపీటీసీ నిధులను కూడా ఏ ఒక్క ఎంపీటీసీ సభ్యులకు ఇవ్వకుండా, ఎంపీపీ అయినందున తనకు మాత్రమే కావాలనీ, ఎంపీటీసీలతో వాగ్వివాదానికి దిగుతూ, గ్రామాల అభివృద్ధికి వాడవలసిన నిధులను తానే తీసుకుని, కాంట్రాక్టర్లతో కమీషన్ల కోసం బేరసారాలు చేస్తోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఏ పథకాలను కనీసం ఎంపీటీసీలకు తెలియపండా అందులో కూడా అర్హత కలిగిన వారికి కాకుండా కమీషన్ తీసుకుంటూ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, మండలంలో గల అధికారుల మీద కూడా వత్తిడి తీసుకువస్తూ వారి పనులను కనీసం వారిని చేయ్యనివ్వడం లేదని తెలిపారు.

ఈ విషయం పై తాము పలుమార్లు ఎంపీపీకి వినతి చేసినప్పటికి తమ ఎంపీటీసీ సభ్యులను అపహాస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీపీ భూక్య సోనాపై విశ్వాసం కోల్పోవడం వల్ల తమ ఎంపీటీసీ సభ్యులందరము ఎంపీపీపై అవిశ్వాసం పెట్టుటకై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతవరణంలో పది మంది ఎంపీటీసీ సభ్యులం పార్టీలకు అతీతంగా అవిశ్వాసం పెట్టుటకై నిర్ణయం తీసుకున్నామని, ఈ అవిశ్వాస తీర్మాణాన్ని త్వరితగతిన ఆమోదించి, ప్రజలకు, ఎంపీటీసీ సభ్యులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ పత్రాలను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, జెడ్పీ సీఈవో మేరుగు విద్యాలత, ఆర్డీవో శిరీష, లక్ష్మిదేవిపల్లి ఎంపీడీవో రమేష్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ, ఎంపీసీటీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, కారుకొండ ఎంపీటీసీ భూక్యా స్వాతి, ఎంపీటిసిలు బాబురావు, గోవింద్, లలిత, శిరీష, రాంబాబు, రామ్మూర్తి, రాంబుజ్జమ్మ తదితరులు ఉన్నారు.





# జర్నలిస్టులపై బిఆర్ఎస్ కపట ప్రేమ

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్
- జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ బీఎస్పీ నిరసన దీక్ష




**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగిందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్ లోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మోసానికి వంచనకు గురయ్యారని, ఉద్యమ సమయంలో వెన్నుదన్నుగా ఉన్న విలేకరులను సైతం రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే గా వనమా గెలిచాక విలేకరులకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి నెల రోజుల్లో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తానని నాలుగున్నర ఏళ్ళు గడిచిన నేటికి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది జనవరి 12వ తేదీన కలెక్టర్ కార్యాలయ ప్రారంభానికి విచ్చేసిన కేసీఆర్ నెల రోజుల్లో జర్నలిస్టులకు ఇస్తానని హామీని తుంగలో తొక్కరని ఎద్దేవా చేశారు.తక్షణమే జిల్లాలో ఉన్న విలేకరులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాల ప్రకటన చేసి దశబ్ద కాలం గడుస్తున్నప్పటికీ ఇంకా కార్యరూపం దాచలేదని, బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఒక్కరికీ కూడా జిల్లాలో ఇంటి స్థలం ఇవ్వలేదని దుయ్యబట్టారు. జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వం దలుచుకుంటే పెద్ద కష్టతరం కాదని,కేవలం కల్లబొల్లి కబుర్లు వాగ్దానాలు ఇస్తూ పాలన సాగిస్తోందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం తేరుకొని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తక్షణమే కార్యచరణ రూపొందించా లని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సైతం పిలుపునిస్తామని హెచ్చరించారు. బుధవారం బస్టాండ్ సెంటర్లో చేపట్టిన బీఎస్పీ రిలే దీక్షలను టీయూ డబ్ల్యూజే, ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమ్మంది ఉదయకుమార్ ప్రారంభించారు. దీక్షలకు సీనియర్ పాత్రికేయులు పోతు రాజేందర్,నవ తెలంగాణ జిల్లా స్టాఫర్ డి.వెంకటేశ్వర్లు, మన తెలంగాణ జిల్లా స్టాఫర్ లక్ష్మణ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పీ.సూరిబాబు, జీ.వెంకటేశ్వర్లు సీఎచ్ నర్సింహారావు, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏజే శ్రీనివాస్, మహేష్ కునర్, నాగచంద్ర, కొండ జంపన్న, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రవీందర్ తదితరులు తమ సంఘీభావాన్ని తెలిపారు, ఈ దీక్షలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రమణి తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ ఒకటవ తేదీన జాతీయ సదస్సు

- అత్యధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేయాలి
- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ
- కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో సన్నాహక సమావేశం




**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

"కాంస్టిట్యూషన్ అండ్ వుయ్ ద పీపుల్" అనే అంశంపై హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో అక్టోబర్ ఒకటవ తేదీన ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో అత్యధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో జరిగిన సెమినార్ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. నేడు దేశంలో రాజ్యాంగం పై తీవ్రమైన చర్చ జరుగుతున్నదని, దేశ పురోగతి వైపు ఆ చర్చను మళ్లించాల్సిన అవసరం ఉన్నదని, ఆ బాధ్యతను న్యాయవాదులు తలకెత్తుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం మౌళిక స్వభావానికి, పునాదికి దెబ్బ తగలకుండా కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ ప్రసంగిస్తూ రాజ్యాంగంలోని అదేశిక సూత్రాల అమలుకు న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. ఐలు






రాష్ట్ర నాయకుడు జె.శివరాం ప్రసాద్ ప్రసంగిస్తూ న్యాయ వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం పెరిగి పోతున్న దని, ఇది ఖండించాల్సిన విషయం అని అన్నారు. ఈ సమావేశంలో ఐ.ఏ.ఎల్. నాయకుడు వై. ఉదయ్ భాస్కర్, న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షు డు అనుబ్రోలు రాంప్రసాద్ తదితరులు ప్రసంగిం చారు. అనంతరం కొల్లి సత్యనారాయణను న్యాయవాదులు జి.కె.సంపత్ కుమార్, పసుపులేటి శ్రీనివాస్, సాదిక్ పాషా సన్మానించారు. ఈ సభకు ఐలు కోర్టు కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం స్వాగతం పలుకగా, కె.పుల్లయ్య అధ్యక్షత వహించారు. జిల్లా ఆఫీస్ బేరర్ సాదిక్ పాషా వందన సమర్పణ చేశారు.






## అందరూ సమన్వయంగా పనిచేసి నవరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయాలి

- గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్
- వినాయక చవితి నవరాత్రుల ఉత్సవ కమిటీ సమావేశం

**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

అందరూ సమన్వయంగా పనిచేసి నవరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయాలని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో వివేకానంద పాఠశాలలో వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రంగా కిరణ్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలి అని తెలిపారు. కమిటీ సభ్యులు అందరూ సమన్వయంగా పనిచేసే నవరాత్రి ఉత్సవాలను విజయవంతంని సమాలోచనలు జరిపారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు కెవి రంగా కిరణ్, వినాయక ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్, వినాయక ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు వందనపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ధారా రమేష్, కోశాధికారి ఎం.వి కె శర్మ, ఖమ్మం విభాగ్ కార్యదర్శి గడదీశి వెంకటేశ్వర్లు, మాతృశక్తి విభాగ్ విజయలక్ష్మి, ధర్మ రక్షక్ సుజాత కార్యదర్శి రవికుమార్, పట్టణ ఉపాధ్యక్షులు యాకయ్య, బజరంగ్దళ్ సంయోజక్ చింటేశ్వర్, బజరంగ్దళ్ సంయోజక్ రాజా, గోరక్ష ప్రముఖ మహేష్ జాజు, చింతల చెరువు శ్రీనివాస్, జల్లారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## బస్సు యాత్ర సన్నాహక సమావేశం

**పాల్గొన్న రాష్ట్ర నాయకులు యాత్ర ఇంచార్జ్ పాపారావు**

**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో బుధవారం బిజెపి కార్యాలయంలో ఈనెలాఖరులో భద్రాచలం నుండి ప్రారంభమయ్యే బస్సు యాత్ర సన్నాహక సమావేశం జరిగినది మా విషయంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు యాత్ర ఇన్చార్జి శ్రీ పాపారావు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.రంగా కిరణ్, ఈ వి రమేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాస్, పుల్లారావు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, నరేంద్రబాబు, జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవకుడిగా ఉంటా..

- పేదల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్‌తోనే..
- కేసీఆర్ ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీ గెలుపును అపలేవు
- కాంగ్రెస్ పార్టీ అంటే ఒక మహా సముద్రం
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- 8,9,10వ వార్డుల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం
- ఎడవల్లి కృష్ణకి ఘన స్వాగతం పలికిన మహిళలలు



**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

మీ సేవకుడిగా పనిచేస్తానని, పేదల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని, కేసీఆర్ ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీ గెలుపును అపలేవని, కాంగ్రెస్ పార్టీ అంటే ఒక మహా సముద్రం లాందని, ఈ ప్రళయంలో బిఆర్ఎస్ పార్టీ కొట్టుకు పోవడం ఖాయమని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్య శ్రీ పథకం ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుం దని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి రామవరం 8,9,10 వర్డ్స్ నందు పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లెపల్లి రాజా ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మహిళలు ఎడవల్లి కృష్ణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు తీరుగుతూ కరపత్రాలు ఇచ్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె ఎలాంటి అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించుకుంటు ముందు కు వెళ్ళారు. ఇట్టి కార్యక్రమములో మహిళలు బి.అర్.యస్ ప్రభుత్వం వల్ల పడుతున్న ఇబ్బందులు చెప్పుకొని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధలు వింటు వారికి భరోసా ఇస్తూ కొన్ని రోజులు ఓపిక పట్టండి రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రతి మహిళకు మంచి జరుగుతుందని ఎడవల్లి వారికి భరోసా ఇచ్చారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు సహాయం, అంబేత్కర్ అభయహస్తం క్రింద యస్సీ ఎస్టీ కుటుం బానికి పన్నెండు లక్షల రూపాయలు అందిస్తుందని తెలిపారు. వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికీ ఫీజ్ రియంబర్స్ మెంట్ చేయూత పథకం ద్వారా ప్రతి నెల నాలుగువేల రూపాయలు, పేద బడుగు బలహీన వర్గాలకు నాయ్యం జరుగలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందన్నారు. కె.సి.అర్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా కాంగ్రెస్ పార్టీ గెలుపును అపలేవని, కాంగ్రెస్ పార్టీ అంటే ఒక మహా సముద్రం లాంటిదని, ఆ సముద్రంలో నీవు, ని పార్టీ కొట్టుకొనిపోవడం ఖాయమని ఎడవల్లి తెలి పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షు లు బొమ్మిడి మల్లికార్జున్,చుంచుపల్లి మండల అధ్యక్షు లు అంతోటి పాల్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు సారంగా ఫణి,జెట్టి మోహన్, హరిసింగ్, వాలి, మేకల హరీశ్, పట్టణ మహిళ మైనార్టీ అధ్యక్షు రాలు జేరినా, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, చుంచుపల్లి మహిళ బీసీ సెల్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పట్టణ నాయకురాలు చంద్రకళా, రామ వరం మహిళ నాయకురాళ్ళు, యూత్ నాయకు లు, కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## ఫోర్ ఇంక్లైన్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలెం రాజు ఆదేశానుసారం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ జీకేఓసి, కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఫోర్ ఇంక్లైన్ నందు గ్రామపంచాయతీ పరిసర ప్రాంత ప్రజలకు బుధవారం ఉదయం 9.00 గంటలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లో సింగరేణి రుద్రంపూర్ హాస్పిటల్ డాక్టర్ జేతు రామ్, స్టాఫ్ నర్స్ సీమ, వారి బృందం వారిచే మెడికల్ కాంప్‌కు హాజరుయిన 113 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధుల నుండి ఎలా కాపాడుకోవాలో మరియు పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సీనియర్ పి.ఓ. ఎం.శ్రావణ్ కుమార్, ఫిట్ సెక్రటరీ సిహెచ్.నాగరాజు, ఏ.కాశీ విశ్వనాథం సర్పంచ్, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## భారత్‌లో మొదటి కిక్స్ స్మార్ట్ బైక్ స్టేషన్ హైదరాబాద్‌లో ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 13(కెరటం ప్రతినిధి)**

ఆటోమోటివ్ లూబ్రికెంట్లలో అగ్రగామి జీఎస్ కాల్‌టెక్స్ ఇండియా హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో కిక్స్ స్మార్ట్ బైక్ స్టేషన్ను ప్రారంభించింది. ఈ సందర్భంగా జీఎస్ కాల్‌టెక్స్ ఇండియా, సీఈవో రాజేష్ నగర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సర్వీస్ సెంటర్లు, కిక్స్ స్మార్ట్ బైక్ స్టేషన్లను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. దశాబ్దాల అనుభవంతో వివిధ ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ అప్లికేషన్ల కోసం అగ్రశ్రేణి లూబ్రికెంట్లను స్థిరంగా పంపిణీ చేస్తున్నా మని తెలిపారు. ఈ వ్యూహాత్మక ముందడుగు జీఎస్ కాల్‌టెక్స్‌కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని చెప్పారు. ఇది ఈ ప్రాంతంలోని మోటార్ సైకిల్ ఔత్సాహికులకు అసమానమైన సర్వీస్‌ను అందించడంలోని నిబద్ధతకు ఇది ఒక నిదర్శనమని పేర్కొన్నారు. జీఎస్ కాల్‌టెక్స్ ద్వారా కిక్స్ స్మార్ట్ బైక్ స్టేషన్లు హైదరాబాద్‌లోని మోటార్ సైకిల్ సర్వీసులో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మొదటి దశలో జీఎస్ కాల్‌టెక్స్ 25 ప్రత్యేక సర్వీస్ స్టేషన్లను ప్రారంభించాలని యోచిస్తోం దన్నారు. రెండో దశలో అదనంగా 50 స్టోర్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ విస్తరణతో నగరం అంతటా మోటార్ సైకిల్ యజమా నులకు అత్యున్నత స్థాయి సేవలను అందించాలనే ఆలోచన ఉంద న్నారు. మోటార్ సైకిల్ సర్వీసు పరిశ్రమలో గణనీయమైన పురోగతిని సూచించే కిక్స్ స్మార్ట్ బైక్ స్టేషన్లను హైదరాబాద్‌లో పెట్టడంపై సంతోషంగా ఉన్నామని చెప్పారు. వినియోగదారులకు అసమానమైన సర్వీసు అనుభవాన్ని అందించడమే మా లక్ష్యమన్నారు. శిక్షణ, నైపుణ్యం కలిగిన సిబ్బంది సేవలు అందుబాటులో కలవన్నారు. అత్యధిక నాణ్యత గల లూబ్రికెంట్లు వాడనున్నట్లు చెప్పారు. ఈ స్మార్ట్ బైక్ స్టేషన్ భారతదేశంలోనే మొదటి స్టేషన్ అన్నారు. ఇది తొలి స్టేషన్ కావున.. ఈ కాన్సెప్ట్ విజయం ఈ స్టేషన్ విజయంపై ఆధారపడి ఉంటుంద న్నారు. మా కస్టమర్లకు అత్యుత్తమ ఉత్పత్తులను అందించడం ద్వారా అది సాధ్యమవుతుందని తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాలపై దాడులకు స్వస్తి చెప్పండి

- క్రమబద్ధీకరణ డిమాండపై ప్రభుత్వం దిగిరాకుంటే గుణపాఠం చెపుతాం
- ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య
- ఏఐటియుసి ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల రిబ్బండ్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా



**శామ్, సెప్టెంబర్13(కెరటం ప్రతినిధి)**

అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మె నోటీసు జారీ చేసి నిరవధిక సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని ఉసిగొల్పి అంగన్వాడీ కేంద్రాలపై దాడులు చేయిస్తూ కేంద్రాలను స్వాధీనం చేసుకునే చర్యలకు పాల్పడటం ప్రభుత్వ నిరంకుశపాలనకు నిదర్శనమని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. కేంద్రాలపై దాడులను నిరసిస్తూ ఏఐటియుసి అనుబంధ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ప్రధాన ద్వారం ఎదుట నల్లరిబ్బన్లు ధరించి ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి జమలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, కేవలం గౌరవ వేతనాలు చెల్లిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతోందని విమర్శించారు. ఏండ్ల తరబడి గౌరవ వేతనం, తాత్కాలిక ఉద్యోగులుగానే ప్రభుత్వానికి సేవచేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంద న్నారు. క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలుకోసమే వివిధ శాఖల సిబ్బంది నిరవధిక సమ్మెకు పూనుకున్నారని, హామీలు అమలు చేయకుండా దాడులకు, నిర్భందాలకు పాల్పడుతూ ఉద్యోగులను బయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాల తాళ్ళాలు పగుల గొట్టి దౌర్జన్యానికి పాల్పడితన అధికారులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదు చేశామని, పోలీసు శాఖ స్పందించి అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నోటీసులు, చార్జిషీట్లు, దాడులతో ఉద్యోగులను ఇబ్బందులు పెట్టే చర్యలను ప్రభుత్వం మానుకొని న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకోసం ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు వై.శ్రీనివాసరెడ్డి, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్కుమార్, పి. సత్యనారాయణచారి, అసోషియేషన్ జిల్లా నాయకులు గోనె మణి, ప్రమీల, విజయమ్మ, భారతి, సునీత, సరోజ, రామలక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.